GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID :sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 25-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## బ్రహ్మోత్సవాలకు భక్తాంజనేయ స్వామి

# ఆలయం ముస్తాబు!

- 3 రోజుల పాటు కొనసాగనున్న బ్రహ్మోత్సవాలు
- ఇవాళ్టి నుంచి నుంచి పూజా క్రతువులు
- 27న సీతారామ చంద్రస్వామి కళ్యాణం
- ఏర్పాట్లు పూర్తి చేసిన భక్త మండలి

7లో

# నాణ్యమైన వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత మెగా క్యాంపు...
- చౌటుప్పల్ మున్సిపల్ చైర్పర్సన్ ముగుదాల పావని రమేష్ గౌడ్
- డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ యశోద,మండల వైద్యాధికారి డాక్టర్ కాటంరాజు

7లో

## అంగన్వాడీ కేంద్రాల

# పనితీరు మెరుగుపడాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సిడిపిఓ లు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలి
- ఆర్బిఎస్కే వైద్యుల ద్వారా సామ్ మ్యామ్ పిల్లలకు వైద్య పరీక్షల నిర్వహణ
- అంగన్వాడీల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

అంగన్వాడీ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్వాడీల పని తీరుపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి కేవలం 36 శాతం మంది పిల్లలు మాత్రమే 21 రోజుల కంటే ఎక్కువగా వస్తున్నారని అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం మంచి పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నప్పటికీ పిల్లలు రాకపోవడానికి గల కారణాలను గమనించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ లోపం ఉంటే వెంటనే అవసరమైన పోషకాలు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ అంశాన్ని తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.సిడిపిఓలు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ ప్రజలలో విశ్వాసం కల్పించి అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రెగ్యులర్ గా వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో)**



2లో

# విద్యుత్ బస్సుల నిర్వహణను ఆర్టీసీలకే అప్పగించాలి

- ఆర్టీసీ సంస్థను బలోపేతం చేయాలిద
- కార్మికుల సమస్యల పరిష్కరించాలి.
- వేతన సవరణ అమలు చేయాలి.
- పెండింగ్ వేతనాలు చెల్లించాలి.
- ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలి.
- ధర్నాలో జఋఖ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణు డిమాండ్.

8లో

# అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు పిల్లల హాజరు చాలా కీలకమని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో రిజిస్టరైన పిల్లలు కనీసం 85 శాతం కంటే ఎక్కువ హాజరు కావాలని కలెక్టర్ సిడిపిఓ అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు.గర్భిణీ స్త్రీలు పిల్లలు బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే హాజరు శాతం ఖమ్మం అర్బన్ మధిర మండలంలో చాలా తక్కువగా ఉందని అన్నారు. నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో సహించమని భవిష్యత్తులో ఇంప్రూవ్ కాకపోతే చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి సూపర్ వైజర్ తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్ తనిఖీ చేస్తూ పని తీరు ఇంప్రూవ్ అయ్యేలా చూడాలని అన్నారు. ఏప్రిల్ నెలలో ఇంప్రూవ్ మెంట్ లేని పక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. మధిర ప్రాంతంలో గర్భిణీ మహిళలు బాలింతలతో సమావేశం నిర్వహించి వారికి అవసరమైన వసతులు అంగన్వాడీ కేంద్రంలో అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిడిపిఓ మండల పరిధిలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తున్నారో రిపోర్టు తయారు చేయాలని ప్రతి నెలా కనీసం 15 రోజులు ఫీల్డ్ విజిట్స్ చేయాలని కలెక్టర్ అన్నారు. పిల్లల ఎదుగుదల రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తూ సామ్ మ్యామ్ పిల్లలను గుర్తించి వారికి అవసరమైన పోషకాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఆర్బీఎస్కే వైద్యులు పంపుతున్నామని పిల్లలకు అవసరమైన వైద్య పరీక్షలు వైద్యులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఆర్బీఎస్కే వైద్య బృందాలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసే ముందే సమాచారం అందిస్తే సామ్ మ్యామ్ పిల్లలను వైద్య పరీక్షలకు అందుబాటులో పెడతారని అంగన్వాడీ కేంద్రాలలో ఆర్.బీ.ఎస్.కే. వైద్యుల బృందం కనీసం రెండు గంటల సమయం గడపాలని కలెక్టర్ సూచించారు.రాబోయే నెల రోజుల వ్యవధిలో కనీసం 500 మంది పిల్లలు సామ్ మ్యామ్ నుంచి బయట పడేయడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పిల్లలందరికీ ఆభా ఆధార్ అపార్ కార్డు 100 శాతం జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో మెనూ తప్పకుండా పాటించేలా చూడాలని పిల్లలకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు రెగ్యులర్ గా కోడి గుడ్లు పంపిణీ చేయాలని అన్నారు. దసంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన మేర టాయిలెట్స్ విద్యుత్ సరఫరా త్రాగునీటి సరఫరా వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి ప్రదీప్ బాబు సిడిపిఓలు అంగన్వాడీ టీచర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు పరామర్శ



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో పలువురు ప్రమాద బాధితులను మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మంగళవారం పరామర్శించారు. పెదనెమిలలో గొడిశాల యాదగిరి ఇటివలే తాటి చెట్టు పై నుండి క్రింద పడి గాయపడడంతో వారిని పరామర్శించి, మాజీ ఎంపీటీసీ సురకంటి జానమ్మ యాదగిరి రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి, బీఆర్ఎస్ నాయకులు నాగెల్లి రామస్వామి ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు కనకం గణేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వారిని పరామర్శించి అనంతరం దిర్శనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చక్రధర్ ,రమేష్ లను రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించారు ఈనాటి కార్యక్రమంలో పెదనెమిల గ్రామ సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, బత్తుల విద్యా సాగర్, రేసు వెంకటేశ్వర్లు,రజాక్,కప్పల రాంమూర్తి,ఎడ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండా మండలం, చేర్యాకర్ గ్రామానికి చెందిన గొల్ల రమేష్ సోమవారం రాత్రి రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం మృతుడి నివాసానికి చేరుకుని నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే రమేష్ పిల్లల చదువులకు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఘటన నేపథ్యంలో నేషనల్ హైవే చీ౧-765 పై జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాదాలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల నెల రోజుల వ్యవధిలోనే 10కి పైగా మరణాలు సంభవించాయని పేర్కొన్నారు. ఈ ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులతో మాట్లాడారు.రోడ్డు భద్రతపై నిర్లక్ష్యం వహించరాదని ప్రమాదాలను అరికట్టేందుకు కఠిన చర్యలు అవసరమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాల రక్షణ ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో చేర్యాకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు, రాఘుయిపల్లి సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ భీమయ్య, ఉప సర్పంచులు నరసింహ, కొండలు, మాజీ ఉప సర్పంచ్ నరసింహ, నాయకులు మైసయ్య, నాయక్ శ్రీను,లాలయ్య, కొండల్, రమేష్, అలీల్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, జంగయ్య, జంగ్లీ ఆనంద్, బాలకృష్ణ, సతీష్,కుమార్,శివ,గణేష్,భారత్, చింటు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల హక్కుల కోసం ర్యాలీకి అడ్డుకట్ట

**కూకట్‌పల్లిలో తూము నిఖిల్ కుమార్ హౌస్ అరెస్ట్**

**కూకట్ పల్లి, మార్చి 24 (క్రైమ్ మిర్రర్):** విద్యార్థుల సమస్యలపై ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం విద్యార్థి సంఘాల మధ్య ఉద్రిక్తత పెరిగింది. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ఎన్నికల హామీల అమలుకు డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి సిద్ధమైన బిఆర్ఎస్ (వి) విద్యార్థి విభాగ నేతలను పోలీసులు ముందస్తుగా అడ్డుకున్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, నిరుద్యోగ యువతకు తక్షణ ఉపశమనం కలిగించేలా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ (వి) ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ పిలుపు నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్‌ను కూకట్ పల్లి పోలీసులు ఆయన నివాసంలోనే హౌస్ అరెస్టు చేశారు. ఉదయం నుంచే ఆయన ఇంటి వద్ద పోలీసులు మోహరించి, బయటకు వెళ్లకుండా నిరోధించారు. అసెంబ్లీ ముట్టడిలో పాల్గొనే అవకాశం లేకుండా చేయడమే ఈ చర్యల ఉద్దేశ్యమని తెలుస్తోంది. అదేవిధంగా, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థి సంఘాల నేతలు, కార్యకర్తలను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించి, ఎలాంటి ఆందోళనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఈ పరిణామాలపై విద్యార్థి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా, హామీలు అమలు చేయకుండా మమ్మల్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల డిమాండ్లను పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భీమ్ భరత్



**క్రైమ్ మిర్రర్ షాబాద్:** చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్ మండలం కొమరబండ గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పండుగను పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణ మహోత్సవ జాతరను ఘనంగా, కనుల పండువగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరమశివుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, పోతుగల్ సర్పంచ్ నర్సింలు, షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్, బర్ల యాదయ్య, బందయ్య, వెంకటయ్య, నరేడ్లగూడ మాజీ సర్పంచ్ ముక్కు రవి కుమార్, బార్క్ వెంకటయ్య, వెంకట్ రెడ్డి, మద్దూరి మల్లేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్, బలరాజ్, మన్మర్రి సత్యం, అంతరం బుచ్చయ్య, ఎర్రవెల్లి నరసింహ, ఆలయ చైర్మన్ వెంకటయ్య, వైస్ చైర్మన్ మాధవ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్, అవుసుల రాణి, సత్యనారాయణ, నర్సింలు, బుగ్గయ్య, చెన్నయ్య, బుచ్చయ్య, సత్తయ్యతో పాటు ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాణాల అంచున నిలిచిన తల్లి శిశువు యశోద మలక్ పేట
# వైద్యుల సమయోచిత చికిత్సతో ఇరువురి ప్రాణాలూ సురక్షితం

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ప్రాణాలకు ముప్పుగా మారే అత్యంత క్లిష్ట గర్భధారణను విజయవంతంగా నిర్వహించి ముందుగానే జన్మించిన శిశువును సైతం సురక్షితంగా కాపాడిన ఘటన వైద్య రంగంలో విశేషంగా నిలిచింది. అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న గర్భిణి అలాగే పుట్టిన వెంటనే శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొన్న ప్రీటర్మ్ శిశువును యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మలక్పేట్ వైద్యులు తమ నైపుణ్యం అత్యాధునిక సాంకేతికతతో కాపాడారు. 32 ఏళ్ల గర్భిణికి బైకోర్న్యుయేట్ యూటరస్ షార్ట్ సర్విక్స్ మధుమేహం థైరాయిడ్ రక్తహీనత వంటి అనేక క్లిష్ట సమస్యలు ఉండటంతో పాటు గతంలో గర్భధారణలో ఇబ్బందులు ఎదురైన చరిత్ర ఉండటంతో ఈ కేసు వైద్యులకు సవాలుగా మారింది. గర్భస్రావం లేదా ముందస్తు ప్రసవం జరిగే ప్రమాదం ఉన్న నేపథ్యంలో డా. జ్యోత్స్న ఆధ్వర్యంలోని వైద్య బృందం సమయానికి స్పందించి అత్యాధునిక లాపరోస్కోపిక్ అబ్డామినల్ సర్క్లాజ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. అలాగే బ్లాడర్ డిసెక్షన్ సిస్టోస్కోపీ యూరెటరోస్కోపీ వంటి ప్రక్రియలను కూడా సమర్థవంతంగా పూర్తి చేశారు. రోగిలో ఉన్న రక్తహీనతను తగ్గించేందుకు రక్తం ఎక్కించడంతో పాటు నిరంతర ఫీటల్ మానిటరింగ్ ద్వారా గర్భస్థ శిశువు ఆరోగ్యాన్ని కాపాడారు. తరువాత 34 వారాల్లో గర్భిణికి ఫీటల్ డిస్ట్రెస్ ఏర్పడటంతో అత్యవసర సిజేరియన్ ద్వారా శిశువును ప్రసవించారు. 2.13 కిలోల బరువుతో జన్మించిన శిశువుకు పుట్టిన వెంటనే శ్వాస సమస్యలు తలెత్తడంతో ఎన్ఐసీయూ లో చేర్పించి ప్రత్యేక చికిత్స అందించారు. డా. సత్యప్రియ సాహూ పర్యవేక్షణలో శిశువుకు సిపిఏపి ద్వారా శ్వాస సహాయం జాండీస్‌కు ఫోటోథెరపీ




హైపోకాల్సీమియాకు మందులు అందించడంతో శిశువు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. కేవలం 38 గంటల్లోనే శ్వాస సమస్య తగ్గిపోవడం క్రమంగా తల్లిపాలను స్వీకరించడం ప్రారంభించడం ఎటువంటి ఇన్ఫెక్షన్ లక్షణాలు కనిపించకపోవడం వైద్యులను ఆనందానికి గురి చేసింది. చికిత్స అనంతరం తల్లి శిశువు ఇద్దరినీ స్థిర ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా డా. జ్యోత్స్న మాట్లాడుతూ ఇలాంటి క్లిష్ట గర్భధారణలను సమయానికి గుర్తించి సరైన శస్త్రచికిత్స చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చునని అన్నారు. డా. సత్యప్రియ సాహూ మాట్లాడుతూ ప్రీటర్మ్ శిశువులకు తక్షణమే సరైన చికిత్స అందిస్తే ప్రమాదాలను అధిగమించవచ్చు అని తెలిపారు. యశోదా ఆసుపత్రి యాజమాన్యం తెలిపిన ప్రకారం అత్యాధునిక వైద్య సదుపాయాలు అనుభవజ్ఞులైన వైద్య బృందం సమన్వయంతో కూడిన చికిత్స విధానాల వల్ల ఇలాంటి క్లిష్ట కేసులను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

# పాములపహాడ్ గ్రామంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటాం..!

- బాధితులకు ఆర్థిక సాయం అందజేత
- కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సభ్యులు వెల్లడి

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడ్గులపల్లి:** పాములపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండలము పాములపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్త ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుంచి జారిపడిన దొంతగాని అమరేందర్ కి 13 వేలు, అదే విధంగా 4వ వార్డు మెంబర్ గా పోటీచేసిన కుర్రి రేణుక భర్త కుర్రి గురువయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యం బాగా లేక ఆపరేషన్ చేయించుకొని ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన సందర్భంగా గురువయ్య కి 5 వేలు చొప్పున గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వీరిరువురిని పరామర్శించి 18 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామశాఖ సభ్యులు మాట్లాడుతూ... కాంగ్రెస్ కార్యకర్తకు ఎలాంటి ఆపద వచ్చిన ముందుంటామని స్పష్టం చేశారు. అదే విధంగా నిరుపేద కుటుంబానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తయిన దొంతగాని అమరేందర్ కు ఇందిరమ్మ ఇల్లు



మంజూరు చేయించి బిస్మేంట్ వరకు బిల్లు కూడ వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు సబ్బు హరికృష్ణ రెడ్డి, ఉపసర్పంచ్ మధు, ఉపాధ్యక్షులు మాంద్ర యాదగిరి, ప్రధాన కార్యదర్శి, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది..

# నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి లను నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు.మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ,వైస్ చైర్మన్ ,మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సృష్టిలో పూర్వకాలం వైద్య వృత్తి లో నాయి బ్రాహ్మణులు, సౌరవృత్తి గా సమాజంలో ప్రతి ఒక్కరి కలిసిమెలిసి జీవనాన్ని సాగిస్తున్నారని ప్రతి మంచి కార్యక్రమం కి ముందుంటారనీ మనిషి



పుట్టుక నుండి చావు వరకు దగ్గరగా ఉంటారు వీరి కి ప్రభుత్వం, విద్య, వైద్యం ,ఆరోగ్యం ఆర్థికంగా గృహ నిర్మాణం, ప్రభుత్వం ద్వారా సహకారం అందించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు కాపర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జంపాల శ్రవణ్ , మాజీ అధ్యక్షుడు మొగరాల వాసు జంపాల వెంకన్న, రసమల్ల కృష్ణ, సమ్మెట వెంకన్న, రాంప్రసాద్, మిడిసిన మెట్ల రాజు , వీరబాబు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అన్నారు. రైతులకు రబీ సీజన్ పెట్టుబడి సాయం కింద రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరావు చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలభిషేకం చేశారు. ఈ సందర్బంగా మైల జయరాం రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడమే కాక సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ క్వింటాల్ కు అదనంగా రూ.500 ఇస్తున్నదని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగోలు కేంద్రాలను వారికి కేటాయిస్తు,రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తుందని అన్నారు.రైతులకు ఏక కాలంలో రుణమాఫీ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చండూరు లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీస్) ఏర్పాటు చేయాలి: బిఆర్ఎస్ పార్టీ

**చండూరు, క్రైమ్ మిర్రర్ :** నల్గొండ జిల్లా,చండూరు పట్టణ కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ పాఠశాల ఏర్పాటు చేయాలని



బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో చండూరు ఆర్డీవో కార్యాలయంలో డీఏవో పద్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 2026-27 విద్యా సంవత్సరం నుండి ఆధునిక వసతులతో 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను (టీపీస్) ప్రారంభించనుండగా. ఈ బడులు ప్రీ-ప్రైమరీ నుండి 12 (కేజీ టు పీజీ) తరగతులకు విస్తరిస్తాయి. ఈ పాఠశాలల్లో ఏఐ బోధన, ఉచిత అల్పాహారం మరియు పూర్తి స్టూడెంట్ కిట్‌లు, అందిస్తూ.. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం, సంతోషకరమని అన్నారు. ఈపథకం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించారు, అత్యాధునిక తరగతి గదులు, డిజిటల్ లెర్నింగ్ మరియు క్రీడా ప్రాంగణం కల్పిస్తారు.కాబట్టి ఈ తరహా స్కూల్ కోసం మన చండూరు హైస్కూల్ అన్ని విధాల అర్హత కలిగి ఉన్నది. మన నియోజకవర్గంలోని అన్ని మండలాలలో మోడల్ స్కూల్స్, గురుకులం, ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరిట ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ విద్య అందిస్తున్నారు. ఒక్క చండూరు మండల కేంద్రంలోనే నాణ్యమైన వసతులతో కూడిన ప్రభుత్వ పాఠశాల లేనందున తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీస్) చండూరు లో ఏర్పాటు కోసం చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తపార్టీ సతీష్, చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల కార్మిక విభాగం అధ్యక్షులు చొప్పరి దశరథ యాదవ్, కౌన్సిలర్ కొండ్రెడ్డి మధు, కర్నాటి మల్లేష్,ఇరిగి గురునాథం, ఇరిగి రామకృష్ణ, ఇడికోజు నాగరాజు, రాపోలు జగదీష్,ఎండి,గౌస్,ఎండి అబ్దుల్, నాగార్జున,భూతరాజు వెంకన్న, పడసనబోయిన పాండు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా డిసిపి(లా అండ్ ఆర్డర్) జి.ప్రసాద్ రావు**



నేలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన డ్రగ్స్ రహిత ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (లా అండ్ ఆర్డర్) జి. ప్రసాదరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని హెచ్చరించారు.సమాజం నుంచి డ్రగ్స్‌ను పూర్తిగా పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.యువత డ్రగ్స్ వైపు ఎప్పుడూ వెళ్లకూడదని, భవిష్యత్తు కోసం సరైన మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు.ప్రభుత్వం డ్రగ్స్ నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించవద్దని, పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంటుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులైతేనే సమాజం సన్మార్గంలో నడుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ టీం డిసిపి లక్ష్మి, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి,కూసుమంచి సిఐ సంజీవ్, నేలకొండపల్లి ఎస్సై పి. సంతోష్, మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**క్రైమ్ మిర్రర్,కల్వకుర్తి (తలకొండపల్లి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని సోమవారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా మలే రామచంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మిడతా శేఖర్, బీసీ సెల్ అధ్యక్షులుగా బత్తుల మల్లేష్ గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షులుగా గోస్కె శ్రీశైలం తో పాటు మరో 60 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ అధ్యక్షులు ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతారని తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధిపథంలో దూసుకుపోతుందని తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాయకత్వంలో అందరం కలిసికట్టుగా పనిచేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ, నాయకులు వెంకట్రాజీ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి పన్ను భారాలు తగ్గించకపోతే ఆందోళన తీవ్రతరం - నున్నా నాగేశ్వరరావు

**సీపీఎం ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ ఆఫీస్ ముందు భారీ ధర్నా...**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం నగర ప్రజలపై వేస్తున్న ఇంటి పన్ను ఆర్థిక భారాలను వెంటనే తగ్గించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు మంగళవారం భారీ ధర్నా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ అనంత్ ప్రయివేటు లిమిటెడ్ అనే సంస్థకు ఆస్తి పన్నులు వేసే అధికారం కట్టబెట్టడం వెనుక మతలబు ఏమిటో ఖమ్మం నగర ప్రజలకు కమిషనర్, మేయర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో వేస్తున్న ఆస్తి పన్నులపై అనేక అవకతవకలు జరిగే అవకాశం ఉంది అని వెంటనే గత పాలసీ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఇంటి పన్నులపై పాత జీవో ఉత్తర్వులను పక్కన బెట్టి మరీ క్రమబద్ధీకరణ పేరుతో ఎడాపెడా నగర ప్రజలపై ఇంటి పన్నులు వేసి వసూలు చేస్తున్నారు అని ఆరోపించారు. ప్రస్తుతం వస్తున్న ఇంటి టాక్స్ బిల్లులు చూసి సామాన్య, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. పన్నులు వేసే విధానాన్ని పలు సర్కిల్ గా విభజన చేసి మరీ టాక్స్ లు వేయడం అనాలోచిత నిర్ణయం అని దుయ్యబట్టారు. పన్నులపై వడ్డీ పేరుతో మరింతగా అపరాధ రుసుం వేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పైగా ఈ సంవత్సరం ఏప్రిల్ ఫస్ట్ నుంచి మరింత ఇంటి పన్నులు పెరుగుతాయి అని మీడియా వస్తున్న వార్తలపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు ఆమోదం తెలిపి క్రమక్రమంగా ప్రజలపై వివిధ రూపాల్లో ఆర్థిక భారాలు వేసే పనిలో పడింది అని ఆరోపించారు. చెత్త పన్ను, నీళ్ళ పన్ను, ఇంటి పన్ను ఇలా భారాలు వేయడం ప్రయివేటీకరణ లో భాగమే అని విమర్శించారు. తక్షణమే ఖమ్మం కార్పొరేషన్ అధికారులు, కమీషన్, మేయర్, మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకొని నగర ప్రజలకు ఇంటి పన్నుల భారాలు నుంచి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించకపోతే నగర ప్రజలను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ కె శ్రీనివాసురావు, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ ధర్నా వద్దకు వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. వారు మాట్లాడుతూ పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్య పరిష్కారం కోసం తమ ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, టి విష్ణు, ఎమ్ ఏ జబ్బర్, భుక్యా శ్రీనువాసురావు, మీరా సాహెబ్, ఎస్ నవీన్ రెడ్డి, పి రమ్య , ఎస్.కె నాగులు మీరా , బోడపట్ల సుదర్శన్, ఉపేంద్ర, వజినేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన, కార్పొరేటర్లు యర్రా గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**మోత్కూరు సోషల్ వెల్ఫేర్ పాఠశాల ఆకస్మిక తనిఖీ...**

**యాదాద్రి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు**



**యాదాద్రి జిల్లా, మార్చి 24, క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో అధికారులు ,సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ మోత్కూర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనం పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అలాగే పప్పులు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను పరిశీలించారు. అన్నం సరిగ్గా అవ్వకపోతే వెంటనే సంబంధిత స్పెషల్ అధికారికి తెలియజేసి బియ్యం మార్చుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల్లో ఎటువంటి రాజీ ఉండకూడదని సంబంధిత సిబ్బందికి కఠినంగా సూచించారు.విద్యార్థులకు సరిపడా భోజనం, పాలు సరైన పరిమాణంలో ఇస్తున్నారా అని అడిగి తెలుసుకొన్నారు. ఆహారాన్ని సమయానికి విద్యార్థులకు ఇవ్వాలన్నారు. వంటగదిలో తయారైన అన్నం, కూరల నాణ్యతను కూడా క్షుణ్ణంగా పరిశీలించి, శుభ్రతతో పాటు రుచికరమైన ఆహారం విద్యార్థులకు అందించాలన్నారు. పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులను పరీక్షలు బాగా రాస్తున్నారా అడిగి తెలుసుకుని ప్రణాళిక బద్ధంగా పరీక్షకు సిద్ధం కావాలని విద్యార్థులకు అదనపు కలెక్టర్ సూచించారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ తనిఖీలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఏర్పాటు చేయలేదని దీని నిరసిస్తూ మంగళవారం రాష్ట్ర వడ్డెర సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు



దేవరాజు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మ, రాష్ట్ర కార్యదర్శి విజయ, రాష్ట్ర మహిళా కార్యదర్శి మల్లీశ్వరి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు తిరుపతయ్య, రాష్ట్ర కోశాధికారి గుర్రం శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పద్మ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు



గచ్చిబౌలి క్రైమ్ మిర్రర్ : బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం హైదరాబాద్ గచ్చిబౌలి లోని తన నివాసంలో మిత్రులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకు జన్మదిన శుభాకాంశాలు తెలిపి ఎంతో ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా బిజెపి మహిళా మోర్చా మరియు దిశ కమిటీ సభ్యులు కే.సుజాత మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ప్రజా సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుండి అందరికీ అందేల కృషి చేస్తూ, అందరికీ అండగా నిలుస్తూ మరియు ప్రజా శ్రేయస్సు కోసం అనునిత్యం తపన పడే ఒక మంచి నాయకుడని కొనియాడారు.ఆయన అమూల్యమైన సేవలు వర్ణనాతీతం ఇలాంటి గొప్పా మనసున్న నాయకులు మన ఆత్మ బంధువుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు. అనంతరం పటాన్ చేరు 113వ డివిజన్ గౌతం నగర్ భూత్ అధ్యక్షులు చిట్ల కుందన్ ముదిరాజ్, పెన్సిల్ ఆర్టిస్ట్ చిట్ల కార్తీక్ ముదిరాజ్, శిరీష, వెంకట్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం, ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలలో భాగంగా మహిళా యువతులకు ఇస్తామని చెప్పిన స్కూటీలను బడ్జెట్ కేటాయింపు జరగకపోవడం పట్ల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పైన యువత అసహనాన్ని వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర పిలుపు మేరకు మంగళవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు. దీంతో టీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగానే అరెస్టులు చేసి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను అధికారం చేపట్టాక నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో నిరుద్యోగులకు యువతకు తగిన ప్రాధాన్యం లేకపోవడం పట్ల వారు అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో వేల కోట్లు పేరుకుపోయిన విద్యార్థుల ఫీజు బకాయిలకు బడ్జెట్లో అంతంత మాత్రం కేటాయించడం పట్ల కళాశాలల యాజమాన్యం అధ్యాపకులు తీవ్ర ఒత్తిడికి లోనవడంతో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందక విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కల్వకుర్తి యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుషిపాకుల రామకృష్ణ, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఐల శేఖర్ గౌడ్, బిఆర్ఎస్వీ ఉపాధ్యక్షుడు వీరాపాకుల నాగరాజు, కంఠం రవి లను కల్వకుర్తి పోలీసు ముందస్తు అరెస్టు చేశారు.

# బస్వాపూర్ రిజర్వాయర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



యాదాద్రి జిల్లా, మార్చి 24, క్రైమ్ మిర్రర్ : భువనగిరి మండల పరిధిలోని బస్వాపూర్ రిజర్వాయర్కు సంబంధించి పునరావాసం, పునర్వ్యవస్థీకరణ ఆర్ అండ్ ఆర్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్న బి.ఎన్. తిమ్మాపురం, లప్పానాయక్ తండా లే అవుట్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ.. లే అవుట్లో కొనసాగుతున్న మరియు పెండింగ్లో ఉన్న మౌలిక వసతుల పనులను పరిశీలించి ఇప్పటి వరకు చేపట్టిన పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, ఇంకా ప్రారంభించాల్సిన పనులను తక్షణమే మొదలు పెట్టాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. రిజర్వాయర్ పరిధిలో నివసించే ప్రజలకు అవసరమైన రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి సౌకర్యాలను త్వరితగతిన అందించాలన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణంపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు, వాటి నిర్మాణం ఎప్పుడు ప్రారంభమవుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలనీలోకి వెళ్లే మట్టి రహదారులను చదును చేసి, రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చుడాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండలం తహసీల్దార్ జగన్మోహన్ ప్రసాద్తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంచిర్యాలను క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

- కలెక్టర్ కుమార్ దీపక్
- 100 రోజుల 'టి.బి. ముక్త్ భారత్' ప్రత్యేక కార్యక్రమం ప్రారంభం



మంచిర్యాల, మార్చి 24 (క్రైమ్ మిర్రర్): క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేయవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మందమర్రి మండలం అందుగులపేటలో నిర్వహించిన 'టి.బి. ముక్త్ భారత్ అభియాన్' 100 రోజుల ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. తెమడ పరీక్షలు, ఎక్స్రే ద్వారా వ్యాధిని సులభంగా గుర్తించవచ్చని, సమయానికి చికిత్స తీసుకుంటే ప్రాణాపాయం నివారించవచ్చన్నారు. 14 ఏళ్ళ పైబడిన వారు, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులతో బాధపడేవారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.క్షయ రోగులకు నిశ్చయ్ పోషణ్ యోజన కింద ప్రతి నెల రూ.1000 ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 759 మంది బాధితులను గుర్తించగా, 150 మందికి డీబీటీ ద్వారా రూ.6 వేల చొప్పున పోషకాహారం కోసం నిధులు అందజేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులు, పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానల్లో ఉచితంగా వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.అనంతరం కీలు ఫౌండేషన్ సౌజన్యంతో బాధితులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఉత్తమ సేవలు అందించిన ఆరోగ్య సిబ్బందిని ప్రశంసాపత్రాలతో సత్కరించారు.కార్యక్రమం అనంతరం పొన్నారం గ్రామంలో పర్యటించిన కలెక్టర్, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని, గ్రామ పారిశుధ్యాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.వేసవి దృష్ట్యా నర్సరీల్లో మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. సుధాకర్ నాయక్,తహసిల్దార్ సతీష్, ఎంపీడీవో రాజేశ్వర్, వైద్యాధికారులు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# చౌటుప్పల్ చెరువు నుండి అలుగు కాలువ నిర్మాణం చేయాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతిపత్రం అందజేత...
- 16వ వార్డు కౌన్సిలర్ భత్తుల జయమ్మ దాసు



చౌటుప్పల్,మార్చి 24, క్రైమ్ మిర్రర్: చౌటుప్పల్ చెరువు నుండి అలుగు కాలువ నిర్మాణం చేసి ప్రజలను ఆదుకోవాలని 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు మున్సిపల్ చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ను కోరుతూ మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చౌటుప్పల చెరువు నిండినప్పుడు అలుగు నుండి వెళ్లే నీళ్ల కాలువ ఒకవైపు డ్రైనేజీ ద్వారానే వెళ్లడంతో చౌటుప్పల వ్యాపార దుకాణంలోకి నీరు రావడం, కాలనీ లోకి నీళ్ళు రావడం, రోడ్డుపైన నీళ్లు చేరడం వల్ల, చౌటుప్పల వ్యాపారస్తులకు ఆర్థికంగా, వాహనదారులకు ప్రాణహాని కూడా ఉంటుందని వారు తెలిపారు. కావున హైవే విస్తరణలో భాగంగా రెండవ వైపు కూడా ఉన్నటువంటి డ్రైనేజీలోకి హైవే నుండి పైపుల్ లైన్, ద్వారా లేదా డ్రైనేజీ, ద్వారా నైనా రెండోవైపు ఉన్న డ్రైనేజీలోకి అలుగు నీరు వెళ్లే విధంగా నిర్మాణాలు చేయడం వల్ల చెరువు నిండినప్పుడు చెరువు కట్టకు ప్రమాదం ఉండదని, నిర్మాణ పనులు చేసి సహకరించాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ ను సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేసి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు బందారు నరసింహ, మాజీ వైస్ ఛైర్మన్, బత్తుల శ్రీశైలం, మాజీ కౌన్సిలర గోపగోని లక్ష్మణ్, బొడ్డు అంజిరెడ్డి, బత్తుల దాసు, రాజు పాల్గొన్నారు .

# బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్ట్

- ముందుస్తు అరెస్టులు హేయమైన చర్య
- అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం
- బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు పల్లెపంగు నాగరాజు



**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల:** అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని నిరుద్యోగుల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్నారనే సమాచారంతో ముందస్తుగా నేరేడుచర్ల బిఆర్ఎస్, బిఆర్ఎస్వీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు పల్లెపంగు నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలిపే ప్రయత్నం చేసిన నిరుద్యోగులు,విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. నిరుద్యోగుల పట్ల పోలీసులు,ప్రభుత్వం చేస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజాపాలన పేరును పదేపదే చెబుతున్న కాంగ్రెస్ సర్కార్ యువకులు,విద్యార్థులకు నిరసన తెలిపే అవకాశం కూడా ఇవ్వకుండా నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని మండిపడ్డారు.ఎన్నికలకు ముందు నిరుద్యోగులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి,ఇప్పుడు నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు.తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు అని మాయమాటలు చెప్పి గద్దెనెక్కినంక ప్రజలను రైతులను యువకులను మహిళలను సబ్బండ వర్గాలను మోసం చేసింది అని రాష్ట్రాన్ని దూయబట్టారు.రాష్ట్రంలో 25 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదికొచ్చి పోరాటం చేస్తా ఉన్నారనీ అధికారం లోకి వచ్చిన సంవత్సరం లోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి వాటి భర్తీ పట్ల బడ్జెట్ లో ప్రకటన లేదు,జాబ్ క్యాలెండర్ జాడలేదు 4 వేల నిరుద్యోగ భృతి విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు అంశం మచ్చుకకైనా బడ్జెట్లో కనిపించకపోవడం,చూస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిరుద్యోగులపై ఏపాటి ప్రేముందో తేటతెల్లమైంది అన్నారు .ఇదే తీరును ప్రదర్శిస్తే కాంగ్రెస్ పార్టీని గద్దె దించే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది అని హెచ్చరించారు.హుజూర్నగర్ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడ్య శ్రీను నాయక్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు జింకల భాస్కర్,నేరేడుచర్ల పట్టణ ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీను,హుజూర్నగర్ నియోజకవర్గ సోషల్ మీడియా నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయండి

- మత్తుపదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించండి
- సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్, ఆమనగల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాలలో గంజాయి మరియు మాదకద్రవ్యాల వినియోగం, కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అసిస్టెంట్ కమిషనర్ ప్రణవి కి హైదరాబాద్ ఎక్సైజ్ భవన్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం గ్రామీణ ప్రాంతాల్లో యువతపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి మరియు ఇతర డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు, నేరాల పెరుగుదల,రోడ్డు ప్రమాదాలు వంటి అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని వివరించారు. అలాగే, ఈ మండలాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, డ్రగ్స్ కదలికలను అరికట్టాలని కోరారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, యువతను మాదకద్రవ్యాల ప్రమాదాల గురించి చైతన్యపరచాలని కోరారు. పాఠశాలలు, కళాశాలలు, యువజన సంఘాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టడం అవసరమని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం, పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖలు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మాత్రమే ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనగలమని ఆయన అభిప్రాయపడినట్లు, సానుకూలంగా స్పందించిన అసిస్టెంట్ కమిషనర్ ఇట్టి విషయంపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న పల్లగొర్ల మోదీరాందేవ్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** అసెంబ్లీ సీఎం ఛాంబర్లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీసీ జేఏసీ చైర్మన్ రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,పలు విషయాలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది.బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు విడుదల చేయాలని, నిరుద్యోగ సమస్యలు వెంటనేపరిష్కరించాలని, ఉద్యోగస్తులు రిటైర్డ్ ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర రైతాంగ సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డికి వివరించడం జరిగింది.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,నీలా వెంకటేష్,జిల్లెపెల్లి అంజి,పి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా మల్కాజ్గిరి మండల నూతన కమిటీ ఎన్నిక

- ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** ఐద్వా మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ఐద్వా జనరల్ బాడీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశం లో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.ఐద్వా మల్కాజిగిరి మండల అధ్యక్షురాలు గా చల్లా లీలావతి, ప్రధాన కార్యదర్శి పిట్టల మంగ, కోశాధికారిగా ఎస్ రాజలక్ష్మి, ఉపాధ్యక్షులు బి లలిత,నజీమా సహాయ కార్యదర్శి సిహెచ్ జ్యోతి, ఎస్ దీప, కమిటీ సభ్యులు గా బి మీనా కుమారీ,ఎ లత,ఎస్ శోభ, బి సునంద, జె అరుణ, బి పున్నమ్మ, ఎస్ అనిత,పద్మ, సత్యవతి,నరసమ్మ,సుక్కమ్మ, సుజాత లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఐద్వా మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వినోద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలని, కొత్త పెన్షన్లు రాక చాలా మంది మహిళలు ఒంటరి మహిళలు వితంతు మహిళలు వృద్ధాప్య పెన్షన్లు మహిళలు వికలాంగులలు వీరందరికీ పింఛన్లు రాక ఎదురుచూస్తున్నారని తెలిపారు.ఐద్వా మల్కాజిగిరి మండల అధ్యక్షురాలు చల్లా లీలావతి మాట్లాడుతూ ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా యుద్ధాలను వెంటనే ఆపేయాలి ప్రపంచంలో ప్రజలందరూ కూడా సుభిక్షంగా ఉండాలని ఒక పక్కన కోరుకుంటూ అన్ని దేశాలు తిరుగుతూ అందరితో నీ ముచ్చటిస్తున్నటువంటి మన ప్రధానమంత్రి మోడీ గారు మరో పక్కన ఇజ్రాయిల్ ను యుద్ధం జరుగుతుంటే కూడా మెచ్చుకోవడం అభినందనలు తెలపడం ఎంతవరకు సబబు అని ఆమె అన్నారు. ఈ యుద్ధాల వల్ల పూర్తిగా ప్రపంచ దేశాల్లోనే ముస్లింలు క్రైస్తవులకు మధ్య చాలా భేదాలు వస్తున్నాయని దీన్ని అరికట్టడానికి ప్రజలందరూ యుద్ధం ఆపివేయాలి శాంతి కావాలి అని ఎలుగెత్తి చాటాలని ఆమె కోరారు. యుద్ధాలతో గ్యాస్ పెట్రోలు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు . ఐద్వా మల్కాజిగిరిమండల ప్రధాన కార్యదర్శి పి మంగ మాట్లాడుతూ సభ్యత్వం చేయాలని స్థానిక సమస్యల మీద కృషి చేయాలి అన్నారు. ప్రతి నెల సమావేశం జరగాలని బస్తీ కమిటీలు కాలనీ కమిటీలు వేసుకుంటూ సమస్యల తీసుకుని పరిష్కారం చేయాలని అన్నారు.

## పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

- మందమర్రిలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**మందమర్రి, మార్చి 24 (క్రైమ్ మిర్రర్):** ఆపద సమయంలో పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందని స్థానిక పట్టణ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పట్టణంలోని 24 వార్డులకు చెందిన అనారోగ్యంతో వైద్యం పొందిన పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ పేదల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆసుపత్రి ఖర్చుల భారం తగ్గించడంలో సీఎంఆర్ఎఫ్ నిధులు కీలకంగా ఉంటాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సోతుకు సుదర్శన్, ఆకారం రమేష్, నేరువట్ల శ్రీనివాస్, ఎం.డి. జమీల్, మంద తిరుమల్, ఎర్ర రాజు, సట్ల సంతోష్, రాకం సంతోష్, మాయ తిరుపతి, సుకూర్, జావిద్ ఖాన్, గజ్జెల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత మెగా క్యాంపు...
- చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ ముగుదాల పావని రమేష్ గౌడ్
- డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ యశోద,మండల వైద్యాధికారి డాక్టర్ కాటంరాజు

**చౌటుప్పల్, మార్చి 24, క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. మంగళవారం 99 రోజుల "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా చౌటుప్పల మున్సిపాలిటి, తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ కాటమరాజు ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాంపు ను మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని డిప్యూటీ డిఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ యశోద, మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి లతో కలిసి వారి చేతుల మీదుగా ప్రారంభించి వాడు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం లభిస్తుందన్నారు. ఈ మెడికల్ క్యాంపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మెడికల్ క్యాంపులో గైనకాలజీ, పిడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, డెంటల్, ఆప్తమాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాలకు సంబంధించిన వైద్యులచే ప్రజలందరికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకట రాంరెడ్డి, డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యశోద, మండల





వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ కాటంరాజు, కౌన్సిలర్ కొయ్యడ శేఖర్, ఆలె శ్రీలత చిరంజీవి, బుద్ధ సూరేష్,మొగుదాల రమేష్ గౌడ్, డా. రమేష్, డా.గాంధీ, డా.జయంత్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు,మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# వార్షిక బ్రహ్మోత్సవాలకు భక్తాంజనేయ స్వామి ఆలయం ముస్తాబు!

- 3 రోజుల పాటు కొనసాగనున్న బ్రహ్మోత్సవాలు
- ఇవాళ్ల నుంచి నుంచి పూజా క్రతువులు
- 27న సీతారామ చంద్రస్వామి కళ్యాణం
- ఏర్పాట్లు పూర్తి చేసిన భక్త మండలి

**క్రైమ్ మిర్రర్, నల్లగొండ:** నల్లగొండ జిల్లా కనగల్లు మండలం చిన్నమాధారం గ్రామ పరిధిలోని కుమ్మరిగూడెంలో శ్రీ భక్తాంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగబోతున్నాయి. మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఇవాళ సుప్రభాతంతో ప్రారంభం కానున్న ఈ వేడుకలు, మార్చి 27న అన్నప్రసాద వితరణతో ముగియనున్నాయి. మూడు రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రీ భక్తాంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల తొలి రోజున ఉదయం 7 గంటలకు సుప్రభాతం, మామిడాకు తోరణం, గోపూజ, 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, ప్రాయశ్చిత్తం, ఆచార్యాది ఋత్విగ్వ రుణం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, సర్వతోభద్ర మండపారాధన జరగనున్నాయి. 11 గంటలకు ఆంజనేయ స్వామికి 108 అష్టోత్తర కలశాభిషేకం, సాయంత్రం 4 గంటలకు అగ్నిప్రతిష్ఠాపన, గణపతి హోమం, మండప హోమాలు, సాయంత్రం 7 గంటలకు మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ చేయనున్నారు. రెండవ రోజు అయిన మార్చి 26న ఉదయం 8 గంటలకు నిత్యపూజలు, పంచామృతాభిషేకం, స్వామివారికి సింధూర లేపనము చేయనున్నారు. 11 గంటలకు సామూహిక హోమాలు, సాయంత్రం 5 గంటలకు స్వామివారికి విశేష అర్చన, రాత్రి 7 గంటలకు మంగళహారతి, మంత్ర పుష్పం,



తీర్థప్రసాద వితరణ చేయనున్నారు.మూడవ రోజు మార్చి 27న ఉదయం 7 గంటలకు సుప్రభాతం, 10 గంటలకు శ్రీ సీతారామ చంద్రస్వామి దివ్య కళ్యాణ మహోత్సవము జరగనుంది. మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నప్రసాద వితరణ జరగనుంది. ఏర్పాట్లు పూర్తి చేసిన భక్త మండలి ఇక ఆంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ మల్లికంటి సుజాత–రాజు వెల్లడించారు. మూడు రోజుల పాటు రామడుగు చంద్రశేఖర శర్మ, ఆలయ పురోహితులు బ్రహ్మశ్రీ కొండ గడప హరిప్రసాద్ సమక్షంలో ఈ ఉత్సవాలు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉత్సవ ఏర్పాట్లను భక్త మండలి సభ్యులు చిట్టిమల్ల కోటయ్య, చిట్టిమల్ల దశరథ,చిట్టిమల్ల వెంకన్న, మల్లికంటి దుర్గయ్య, చిట్టిమల్ల బసవయ్యతో పాటు ఇతరులు దగ్గర ఉండి చూసుకుంటున్నారు.

# భూబాధితులకు సరైన నష్టపరిహారం చెల్లించాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో గౌరెల్లి నుండి భద్రాచలం రోడ్డుకు భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం చెల్లించాలని గౌరవెల్లి నుండి భద్రాచలం రోడ్డు భూబాధితులు మల్ల రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో రెవిన్యూ సిబ్బంది మరియు కలెక్టర్ ను కలిసి మాకు సరైన



నష్టపరిహారం పెంచాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ రైతులతో మాట్లాడిసానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు, ఎదుల్లగూడెం, మాందాపురం, నాతాళ్ల గూడెం దాసిరెడ్డి గూడెం మల్లేపల్లి, లోతుకుంట, సంగెం, వర్కట్పల్లి, రైతులు పాల్గొన్నారు.





# ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్,బి.వసుంధర

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.వసుంధర కు ప్రతిష్టాత్మకమైన ఉత్తమ ప్రతిభా అవార్డు మంగళవారం మరియు సర్టిఫికెట్‌ను జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డా.సుబ్బారావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వేణుమాధవ్ అందజేశారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ సత్కారం జరిగింది. క్షయవ్యాధి నిర్మూలన దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం, రోగులను గుర్తించి వెంటనే చికిత్స అందించడం, వారికి నిరంతర పర్యవేక్షణ కల్పించడం వంటి అంశాల్లో డాక్టర్ వసుంధర విశేష కృషి చేశారు. ప్రత్యేకంగా సుబ్లేడు పీహెచ్‌సీ పరిధిలో క్షయవ్యాధి కేసులను త్వరగా గుర్తించడం, మందుల వినియోగంపై రోగులకు అవగాహన కల్పించడం, పూర్తి కోర్సు పూర్తిచేయించేలా కృషి చేయడం ద్వారా టిబి నియంత్రణలో మంచి ఫలితాలు సాధించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్షయవ్యాధి నియంత్రణలో డా.వసుంధర సేవలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని కొనియాడారు. ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డా. సుబ్బారావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వేణుమాధవ్ మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలనలో ప్రతి ఆరోగ్య కార్యకర్త పాత్ర కీలకమని డా. వసుంధర వంటి వైద్యులు చూపుతున్న అంకితభావం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల:** విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన మంగళవారం నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాలు మేరకు నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి



చెందిన చెన్నబోయిన గోపయ్య తండ్రి నాగయ్య వయసు 37 సంవత్సరాలు అనే అతను ఉదయం సుమారు 10 గంటల సమయంలో దిర్శించర్ల గ్రామ శివారులో గల తన బావమరిది మోదాల సాయికి చెందిన వరి పొలంను కోపించే క్రమంలో బోరు మోటర్ కు ఉన్న కరెంటు వైర్ ను పక్కకు తీస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి గోపయ్య అక్కడికక్కడే మరణించాడని మృతుని భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మండల ఎస్ఐ రవీందర్ తెలిపారు. మృతునికి ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు.గోపయ్య మృతి పట్ల దిర్శించర్ల గ్రామంలో విషాదఛాయలు చోటు చేసుకున్నాయి.

# చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** మానవ సేవయే మాధవ సేవ అని, వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ స్టేజ్ వద్ద బీఆర్ఎస్ నాయకుడు అంజనపల్లి శివసాయి తండ్రి కీ.శే. అంజనపల్లి బిక్షం వర్ధంతిని పురస్కరించుకుని, వారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చిరుమర్తి లింగయ్య గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన తండ్రి జ్ఞాపకార్థం సామాజిక బాధ్యతతో శివసాయి ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని కొనియాడారు. ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడం సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెల్లి భవాని తిరుమలేష్,బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, నర్రా శ్రీకాంత్ రెడ్డి, మేడి కృష్ణయ్య, జాల ప్రకాష్, మేడి రాజు, వార్డు మెంబర్లు జాల శిరీష, మేడి హరికృష్ణ, సిరిపంగి మధు, జాల సైదులు, సంకబుడ్డి జనార్దన్, మునుగోటి సత్తయ్య,నరేందర్ రెడ్డి, దూదిగామ ప్రభాకర్,కార్యకర్తలు మరియు అంజనపల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# పంచముఖి ఆలయంలో 108 సార్లు హనుమాన్ చాలీసా

**మందమర్రి, మార్చి 24 (క్రైమ్ మిర్రర్):** పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో గల పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ మాలధారులు భక్తి శ్రద్ధలతో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఉదయం నుంచే స్వామివారి నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణ చైతన్య ఆచార్య మాట్లాడుతూ భక్తి భావంతో హనుమంతుడిని ఆరాధిస్తే కోరికలు నెరవేరుతాయని తెలిపారు. ప్రతి ఏడాది సుమారు 800 మంది భక్తులు ఈ ఆలయంలో మాలధారణ చేస్తారని, దీక్షలో ఉన్న వారికి నిత్యాన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మార్చి 27న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.కార్యక్రమంలో మాలధారులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# విద్యుత్ బస్సుల నిర్వహణను ఆర్టీసీలకే అప్పగించాలి

- ఆర్టీసీ సంస్థను బలోపేతం చేయాలి
- కార్మికుల సమస్యల పరిష్కరించాలి.
- వేతన సవరణ అమలు చేయాలి.
- పెండింగ్ వేతనాలు చెల్లించాలి.
- ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలి.
- ధర్నాలో జిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణు డిమాండ్.



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్యుత్ బస్సుల విధానంతో తెలంగాణ ఆర్టీసీ సంస్థ రక్షణ,కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందని,కార్పోరేట్ సంస్థలు ఆర్టీసీలో విద్యుత్ బస్సుల నిర్వహణ ను చేయడం సహేతుకం కాదని వెంటనే విద్యుత్ బస్సుల నిర్వహణ ను ఆర్టీసీ కి అప్పగించాలని సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం సిఐటియు రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు ఆర్టీసీ ఖమ్మం బస్ డిపో వద్ద ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో తుమ్మ విష్ణు ప్రసంగిస్తూ,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటారు వాహనాల చట్టం-2019 మరియు విద్యుత్ బస్సుల విధానంతో ఆర్టీసీల రక్షణ కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందన్నారు.మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకంతో ఆర్టీసీలో బస్సుల సంఖ్య పెరుగుతుందని తద్వారా సంస్థ విస్తరించి ఉద్యోగ నియామకాలు జరుగుతాయని ఆశించామన్నారు.అందుకు భిన్నంగా కార్పోరేట్ సంస్థలకు విద్యుత్ బస్సుల నిర్వహణ అప్పజెప్పు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.సమర్థవంతంగా ప్రయాణికులకు ప్రయాణ సేవలు అందిస్తున్న ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలకు విద్యుత్ బస్సుల నిర్వహణ అప్పగించడమేంటని ఆయన ప్రశ్నించారు.వెంటనే విద్యుత్ బస్సుల విధానంలో అవసరమైన మార్పులు చేసి విద్యుత్ బస్సుల కొనుగోలు,నిర్వహణ,ఆపరేషన్ అన్నీ ఆర్టీసీ సంస్థ నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యుత్ బస్సుల కొనుగోలు నిమిత్తం ప్రభుత్వాలు ఆర్టీసీలకు నిధులు సమకూర్చాలన్నారు.బస్సుల నిర్వహణ ఖర్చు,ఆదాయం కు మధ్య ఉండే వయబులిటీ గ్యాప్ ఫండ్ ను ప్రభుత్వం ఆర్టీసీకి సమకూర్చాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు 2021 మరియు 2025 వేతన సవరణలను వెంటనే అమలు చేయాలని,2017 వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని,ఉద్యోగ భద్రత,భరోసా కల్పించాలని,ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,ఆర్టీసీ లో యూనియన్ల పై ఉన్న ఆంక్షలను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్ ల విధానంలో మార్పుచేయాలని,జిసిసి పద్ధతిని రద్దు చేయాలని ప్రైవేటు సంస్థలకు ఇస్తున్న అన్ని సబ్సిడీలను ఆర్టీసీలకు ఇవ్వాలని ఆర్టీసి లే నేరుగా విద్యుత్ బస్ లు సమకూర్చుకొనేందుకు అవకాశం ఇవ్వాలని అందుకోసం ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించాలని,ఆర్టీసి బస్ ల ఆపరేషన్ ఖర్చుకు,ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని (వయబిలిటీ గ్యాప్ ఫండ్)ను ఆర్టీసికి ఇవ్వాలని విద్యుత్ బస్ బాడీ ఫ్యాబ్రికేషన్ ఆర్టీసి వర్క్ షాప్ లలో చేయించాలని,అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని,ప్రజల అవసరాల మేరకు ఆర్టీసీ బస్ ల సంఖ్యను పెంచాలని,పిఎమ్ఇ డ్రైవ్ పథకంలో ఇస్తున్న సబ్సిడీని ఆర్టీసి చేసే 'రెట్రో ఫిట్మెంటు' బస్ లకు కూడా వర్తింప చేయాలని,ఆర్టీసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని.ఆర్టీసీ పరిరక్షణ,కార్మిక సమస్యల పరిష్కారం,సంస్థ బలోపేతం కోసం ప్రభుత్వం,యాజమాన్యం సరైన ఆలోచన చేయకపోతే ప్రజలను సమీకరించి మరిన్ని ఆందోళన నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్,ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై. విక్రమ్,జిల్లా ఉపేందర్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల సుధాకర్,తోకల బాబు సిఐటియు ఆఫీస్ బేరర్స్ పిన్నింటి రమ్య,పెరుమాళ్లపల్లి మోహన్ రావు,భూక్యా శ్రీనివాసరావు, మరిగంటి తిరుమలాచారి, ఎస్.నవీన్ రెడ్డి,దొంగల తిరుపతిరావు,వజినేపల్లి శ్రీనివాసరావు జిల్లా నాయకులు శ్రీను, మల్లికార్జున్, పుట్టా రవి, నరేష్, అమరావతి, అజిత, బేగం, గాలివెంకటాద్రి, ఇంటూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇసుక సరఫరా ఆన్లైన్ ద్వారా చేపట్టాలి





- ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థ ను సమర్థవంతంగా అమలు చేయాలి..
- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి జిల్లా, మార్చి 24, క్రై మిర్రర్ :** జిల్లాలో ఇసుక సరఫరా పూర్తిగా ఆన్లైన్ ద్వారానే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవాం కలెక్టరేట్, వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఇసుక సరఫరా, వినియోగం, నిల్వలు, రవాణా తదితర అంశాలపై ఎస్పీ అక్షాంక్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి మైన్స్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సాండ్ కమిటీ సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల అవసరాల కోసం, ప్రభుత్వ అవసరాల కోసం అవసరమైన ఇసుకను పూర్తి గా ఆన్లైన్ విధానం లోనే చేసుకొని పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఇసుక రీచ్ల వద్ద నియమ నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు.ప్రజలకు పారదర్శకంగా ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే, ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఇసుక నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి,అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ రవికుమార్, ఇరిగేషన్ యస్ ఈ రవీందర్ ,జిల్లా రవాణా అధికారి హరికృష్ణ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.